www.prajasakti.com

# ప్రజాశక్తి

శనివారం 4 మే 2024 8 పేజీలు



వైఎస్ఆర్



అన్నమయ్య

## మైదుకూరులో పాగావేసేదెవరో!



ఎస్. రఘురామిరెడ్డి
మైదుకూరు(వైసిపి)



పుట్టా సుధాకర్‌యాదవ్
మైదుకూరు (టిడిపి)



జి. శ్రీరాములు
మైదుకూరు (కాంగ్రెస్)

మైదుకూరు రాజకీయం ఉత్కంఠను రేకెత్తిస్తోంది. వైసిపి తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, టిడిపి తరుపున పుట్టా సుధాకర్ యాదవ్ మధ్య హోరాహోరీ పోరుకు తెరలేచింది. మధ్యలో కాంగ్రెస్ తరుపున గుండ్లకుంట శ్రీరాములు బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో గుండ్లకుంట పార్లమెంట్ తరుపున పోటీ చేసిన అనుభవం కలిగి ఉండడంతోపాటు, నియోజకవర్గ ప్రజలకు చిరపరిచితులు కావడంతో రేసులో నేను సైతం అంటుఒడడం ప్రధాన పార్టీలకు చెమటోడాల్సి వస్తోంది. గత మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎంపీ, ఎమ్మెల్యే ఓట్ల సహాయంతో గట్టెక్కిన సంగతి తెలిసిందే. వైసిపి ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి మైదుకూరుపై ప్రత్యేక దృష్టి సారించిన సంగతి తెలిసిందే. జగన్‌తో సిద్ధం సభను నిర్వహించి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడం గమనార్హం.

- శెట్టిపల్లి, పుట్టా మధ్య హోరాహోరీ
- దూసుకుపోతున్న గుండ్లకుంట
- జగన్ సిద్ధం సభతో వైసిపిలో జోష్
- చేరికలతో జోరు తగ్గని టిడిపి

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

మైదుకూరు రాజకీయం రసవత్తరంగా మారింది. మైదుకూరు అసెంబ్లీ పరిధిలో 2,11,855 లక్షల ఓటర్లు ఉన్నారు. మైదుకూరు, చాపాడు, ఖాజీపేట, దువ్వూరు, బ్రహ్మంగారిమఠం మండలాలున్నాయి. మైదుకూరు పట్టణం అత్యధిక ఓటర్లను కలిగి ఉంది. వైసిపికి చాపాడు, ఖాజీపేట, బ్రహ్మంగారిమఠం, టిడిపికి మైదుకూరు, దువ్వూరు మండలాల్లో ఆదరణ ఉంది. ఇటీవల మాజీ మంత్రి డిఎల్.రవీంద్రారెడ్డి అనుచరులు పలువురు టిడిపిలోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. బ్రహ్మంగారిమఠం మండలంలో టిడిపి పరిస్థితి మెరుగుపడినట్లు తెలుస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చాపాడులో ఆరు వేలు, బ్రహ్మంగారిమఠం నుంచి ఏడు వేలక పైగా మెజార్టీ లభించిన సంగతి తెలిసిందే. తాజాగా పలువురి చేర్పులు, మార్పుల నేపథ్యంలో నువ్వా నేనా అనే రీతిలో సాగుతుండడం టిడిపి శ్రేణుల్లో ఆశలు రేకెత్తాయి.

### ప్రసారస్త్రాలుగా సంక్షేమం, సానుభూతి

మైదుకూరు అసెంబ్లీలో సంక్షేమం, సానుభూతి రాజకీయం నడుస్తోంది. టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ఒక సారి అవకాశం ఇవ్వాలనే విజ్ఞప్తి విశేషంగా ఆకట్టుకుంటోంది. టిడిపి మేనిఫెస్టో ఆశా వహ పరిస్థితిని ఏర్పరచడంతో టిడిపి శ్రేణు ల్లో జోష్ నెలకొంది. ఆర్థిక, అంగ, అనుచరబలాల్లో సమతూకం నెల కొంది. వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు జగన్‌ను సిద్ధం సభకు ఆహ్వానించడం ద్వారా నష్టనివారణ చర్యలకు శ్రీకారం చుట్టారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు పరీక్ష ఎదురైంది. మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి పరిస్థితి కన్నుపోయి మెల్ల ఏర్పడిన సంగతి తెలిసిందే. అవినాష్‌రెడ్డి మైదుకూరు అసెంబ్లీపై ప్రత్యేకదృష్టి సారించారు. వరుస చేరికలను ఆహ్వానిస్తూ ప్రచార వేగాన్ని పెంచారు.

### జోరు తగ్గని టిడిపి

మైదుకూరులో టిడిపి జోరు కొనసాగుతోంది. వైసిపి మైదుకూరు కేంద్రంగా ఏర్పాటు చేసిన సిద్ధం సభలో జగన్ 2లో

'రాజోలి'ని

## విస్మరించిన జగన్



మైదుకూరు బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

- మైదుకూరులో ఇసుక, మట్టి మాఫియా
- వైసిపి, టిడిపి దొందూ దొందే...!
- ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

**ప్రజాశక్తి-చాపాడు/మైదుకూరు/ఖాజీపేట**

రాజోలి ప్రాజెక్టు ఏమైందో జగన్మోహన్‌రెడ్డి చెప్పాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు నియోజవకర్గంలోని మైదుకూరు, దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో తాగడానికి నీళ్లు కూడా లేవన్నారు. రాజోలి ప్రాజెక్టు ఏమైందో జగన్మోహన్‌రెడ్డి చెప్పాలన్నారు. వైఎస్ .రాజశేఖర్‌రెడ్డి ఉంటే ఈపాటికి పూర్తయ్యేదన్నారు. లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారని ఒక ఎకరాకైనా నీళ్లుఇచ్చారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఓట్లు వేయాలో చెప్పాలన్నారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో మట్టి, ఇసుక మాఫియాతో వనరులను కొళ్లగొడుతూ డబ్బులు సంపాదించడం మొదలు పెట్టారన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి రెండూ దొందూ దొందేనన్నారు. జగన్, చంద్రబాబు ఇద్దరూ ప్రధాని నరేంద్ర మోడీ వద్ద మోకరిల్లుతున్నారని ఆరోపించారు. ఆ ఇద్దరు నాయకులు ఒకరిమీద మరొకరు తమ బలాబలాలను తాకట్టు పెట్టి వ్యక్తి గత స్వార్థ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతున్నారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా గాని, 2లో

రాష్ట్రాభివృద్ధిని మరిచిన

## బిజెపికి తగిన బుద్ధి చెప్పాలి

- ఉక్కు పరిశ్రమ ఊసేలేని అధికార ప్రతిపక్షాల మేనిఫెస్టో
- ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నారాయణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బి. నారాయణ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్న హామీని అధికార ప్రతిపక్ష పార్టీలు మేనిఫెస్టోలో ఎక్కడా పొందుపరచలేదని విమర్శించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లయినా విభజన చట్టంలోని హామీలు అమలు చేయలేదని పేర్కొన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి అమలు చేయించడంలో విఫలమయ్యారని తెలిపారు. మళ్లీ రెండు 2లో

## ప్రచారాలకు అగ్రనేతలు

- రేపు ఎర్రగుంట్లకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- 7న కడపకు రాహుల్ గాంధీ
- 8న పీలేరుకు ప్రధాని మోడీ







**ప్రజాశక్తి-కడప అర్బన్/ఎర్రగుంట్ల/పీలేరు**

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆయా పార్టీలకు చెందిన అగ్రనేతలు ఉమ్మడి జిల్లాకు రానున్నారు. తమ అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభ ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సిఎం డి.కె.శివకుమార్, పిసిసి అధ్యక్షులు షర్మిల ఈనెల 7న కడపకు రానున్నారు. మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనున్నారు. రాహుల్ గాంధీ పర్యటన ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 8న పీలేరులో నిర్వహించబోయే సభలో ప్రధాన మోడీ పాల్గొంటారు. ఈనెల 5న జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్లలో నిర్వహించే సభకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరవుతారని ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నాయకులు సభల నిర్వహణ ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు.

## ఓటరు చేతిలో వైఎస్ కుటుంబ పంచాయితీ

4,5లో

## మైదుకూరులో ..

**(మొదటిపేజీ తరువాయి)** హల్‌చల్ చేస్తున్నప్పటికీ టిడిపిలో చేరికల వ్యవహారం సాగుతుండడం గమనార్హం. బ్రహ్మంగారిమఠం, చాపాడు మండలాల్లో చేరికలు కొనసాగుతుండడం గమనించాల్సిన అంశం. టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ తనదైన శైలిలో ముందుకు సాగిపోతున్నారు. మైదుకూరు, దువ్వూరు, బ్రహ్మంగారిమఠం మండలాల్లో ఆదరణ పెరిగిన నేపథ్యంలో రాజకీయ విశ్లేషకులు అంచనాల్లో మునిగితేలుతున్నారు.

**నేను సైతం కాంగ్రెస్!**

వైసిపి, టిడిపి నువ్వానేనా అనే రీతిలో పోటీ నెలకొంది. ఇటు వంటి హోరాహోరీగా తలపడుతున్న పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్.షర్మిల, అసెంబ్లీ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు రేసులో నేను సైతం అంటుండడం ఆసక్తిని కలిగిస్తోంది. పైగా కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ నియోజకవర్గ, జిల్లా ప్రజలకు చిరపరిచితులు కావడంతో ఓటర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయావకాశాలను ఎక్కడ దెబ్బతీస్తారోననే ఆందోళన నెలకొంది. పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పోలింగ్ వరకు జిల్లాలోనే మకాం వేసి ప్రచారం చేయనుండడం గుబులురేపుతోంది. ప్రధానంగా వైసిపి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి కంటి మీద కునుకుపడని పరిస్థితి నెలకొంది.

## 'రాజోలి'ని విస్మరించిన ..

**(మొదటిపేజీ తరువాయి)** వెంపర్లాడుతున్నారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా గాని, పరిశ్రమలు గాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి గాని, పిల్లలకు ఉద్యోగాలు, పరిశ్రమలు, రాష్ట్ర రాజధాని ఏది లేకుండా మోడీ వైపు ఎదురు చూస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు, జగన్ పదేళ్లలో దేనికోసమైనా పోరాడారా అనిప్రశ్నించారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి బిజెపి డబ్బులు ఇచ్చిందా అని చెప్పారు. పులివెందుల పులి అన్న జగన్ బిజెపి ముందు ఎందుకు మోకరిల్లుతున్నాడని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా వస్తే ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 పరిశ్రమలు వస్తాయన్నారు. మనకు రాజధాని లేదు గాని చేతిలో చిప్ప ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి రైతులను తొక్కేస్తూ అప్పులపాలు చేస్తున్నాడని మండిపడ్డారు.ఇదేనా రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నిలబెట్టడం అంటే అని ప్రశ్నించారు. తన చిన్నాన్నను అతికిరాతకంగా నరికి చంపించిన అవినాష్‌రెడ్డికి కడప పార్లమెంటు టిక్కెట్‌ను జగన్ ఇచ్చారని తన సొంత చిన్నాన్నను హత్య చేసిన వారికి సీటు ఇస్తారా ఎవ్వరైనా మీరే ఆలోచించండన్నారు. జగన్ ఎలాంటి వాడో, గతంలో రాజశేఖరరెడ్డి హయాంలో ఈ హత్యలు జరిగాయని ప్రశ్నించారు. ఈ హత్యా రాజకీయాలు చేస్తున్న వారికి బుద్ది చెప్పాలంటే కాంగ్రెసు పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. రాజన్న బిడ్డను, మీ బిడ్డను కడప పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెసు పార్టీ తరపున పోటీ చేస్తున్నానని, నన్ను దీవించి నాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజోలు ఆనకట్టను పూర్తి చేసి ఉంటే ఈపాటికి రైతులు సస్యశ్యామలంగా పంటలు పండేవన్నారు. బ్రహ్మసాగర్ కట్ట మరమ్మతులు చేయలేదని, పశుధానాలు ప్రారంభం చేయాలన్నారు. వనిపెంట ఇత్తడి పరిశ్రమను ప్రారంభించి నిధులు విడుదల చేసి అక్కడ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కెసి కెనాల్‌లో నీటి సుధీకరణ కోసం గుండ్రేవు రిజర్వాయర్‌ను నిర్మించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ వైఎస్.సునీత, మైదుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.శ్రీరాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్, సిపిఎం నాయకులు రాజేంద్ర, గండి సునీల్ కుమార్, గురయ్య, రవి, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. చాపాడు దిలీప్ గ్యాస్ ఏజెన్సీ, ప్రోగ్రెసివ్ ఫౌండేషన్ అధినేత చాపాటి. రామసుధాకర్‌రెడ్డి, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లవోలు రమణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన పాలకొండ ఆలయ చైర్మన్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పాలకొండ ఆలయ చైర్మన్ దేసు సుబ్బారెడ్డి టిడిపిలో చేరారు. శుక్రవారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ అభ్యర్థి ఆర్ మాధవి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎన్‌డిఎ మేనిఫెస్టోకు ఆకర్షితులై, శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో పార్టీ లో చేరినట్లు సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం శ్రీనివాసరెడ్డిని, మాధవిని సన్మానించారు. కార్యక్రమంలో కుసుమకుమారి, శివ కొండారెడ్డి, నవనీశ్వర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, భరత్ రెడ్డి పాల్గొన్నారు

# నేడు 'దేశ ఆర్థికస్థితి-మనభవిష్యత్తు'పై సదస్సు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని ఐఎంఎ హాల్‌లో మన ఆర్థిక పరిస్థితి-దేశభవిష్యత్తు'పై నిర్వహిం చనున్నామని, విజయవంతం చేయాలని ఎపి సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ సి. ఓబుల్‌రెడ్డి, కో-కన్వీనర్ బి. లక్ష్మీరాజా, నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డి, దస్తగిరి రెడ్డి కోరారు. శుక్రవారం నిర్వహించిన వేర్వేరు కార్యక్ర మాల్లో వారు మాట్లాడుతూ దేశం వెలిగిపో తోందని, పేదరికం తగ్గిపోయింది అంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పడం సిగ్గు చేట న్నారు. అందులో వాస్తవం లేదని, పేదరికంతో ప్రజలు అల్లాడుతున్నారని చెప్పారు. నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెలుతుంటే బిజెపి నాయకులు మాత్రం ఇలాంటి మాటలు చెప్పడం విడ్డూరమన్నారు. దేశంలో దెబ్బ తిన్న ఆర్థిక వ్యవస్థను వెలికితీయటానికి ఈ సదస్సుకు ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు పరకాల ప్రభాకర్ హాజరౌతున్నట్లు చెప్పారు. ఈ సదస్సు ద్వారా అన్ని అంశాలను కూలంకషంగా తెలియజేయటానికి, అలాగే హాజరైన వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తారని చెప్పారు. కావున ఈ సదస్సు కు మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బ్యాంకింగ్, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, విద్యుత్, ఎల్ఐసి, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్ ఓబుల్‌రెడ్డి, లక్ష్మీరాజా కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాస్కర్, లెనిన్ ప్రసాద్, శివరాం, ఎస్‌వి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీర సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎపి సిటిజన్ ఫోరం నాయకులు

# సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు కృషి

**ప్రజాశక్తి- కడప అర్బన్**

సీనియర్ సిటిజన్ల హక్కులను పరిరక్షించేందుకు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పేర్కొ న్నారు. శుక్రవారం కడప నగరం ఆజాద్ నగర్‌లోని బృందా వృద్ధాశ్రమాన్ని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను పలకరించి వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఆంధ్రప్రదేశ్ తల్లి దండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011ను వివరించారు. తల్లిదండ్రుల సంరక్షణ, భద్రత కల్పించాలని బాధ్యత పిల్లలేదని చెప్పారు. ఏదైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చు అన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బాలసుబ్బయ్య, ఎన్‌జిఒలు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## బోడి గుండే మిగిలింది

**- టిడిపి యువ నాయకులు శివారెడ్డి**

**ప్రజాశక్తి-చెన్నూరు**

వైసిపిని నమ్ముకుంటే తనకు బోడిగుండే మిగిలిందని, గతంలో తమ బంధువులంతా టిడిపిలో ఉండే వారని, కొందరి మాటలు నమ్మి వైసిపిలో చేరితే గుండు కొట్టి పంపించారని తెలుగుదేశం యువ నాయకులు గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన అనుచర గణంతో చెన్నూరు కొత్త రోడ్డు పై నుండి, పాత రోడ్డు మీదుగా ఎల్లమ్మ కాలనీ వద్దకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ స్కూటర్ ర్యాలీలో కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు మండలం తన సొంత మండలమని, స్నేహబంధం కూడా ఉందని ఆయన తెలిపారు. వైఎస్ జగన్మోహన్ మాట తప్పను మడమ తిప్పను అంటూనే భిన్నంగా వ్యవహరించడం అలవాటు అలవర్చైందని పేర్కొన్నారు. ఇప్పటికే తెలుగుదేశం మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలలో దూసుకుపోతుందని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గోర్ల పుల్లయ్య గారి శివారెడ్డి, ప్రవీణ్, రియాజ్ వారి అనుచరులు, ముస్లిమ్ మహిళలు సుమారు వంద కుటుంబాల వారు తెలుగుదేశం కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐ శివారెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గుమ్మళ్ల మల్లికార్జునరెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు షబ్బీర్, సీనియర్ నాయకులు రాజా ప్రతాప్ రెడ్డి, కాపు నాయ కులు ఆకుల ప్రసాద్ బాబు, మన్నూరు అక్బర్ పాల్గొన్నారు.




బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న జోగిరామిరెడ్డి

## పవన్ స్కూల్ విద్యార్థికి బ్లాక్‌బెల్ట్

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పవన్ కాన్సెప్ట్ స్కూలులో 9వ తరగతి చదువుతున్న సుంకేసుల కనిష్క కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించింది. శుక్రవారం కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా జెఎన్ సిటోర్యు కరాటే స్కూల్లో శిక్షణ తీసుకుంటూ ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే పోటీలో రాణించి గుర్తింపు పొందడం హర్షనీయమన్నారు. పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసం తోడుంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కరాటే మాస్టర్ విజయ్‌ని అభినందించారు.

# ముగిసిన కేజీ సెట్-2కె24

**ప్రజాశక్తి కడప అర్బన్**

కెఎస్ఆర్ఎం, కెఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్ ఉత్తీర్ణులై ఇంజినీరింగ్ చేయాలనే విద్యార్థులకు నిర్వహించిన కేజీసెట్-2కె24 పరీక్షలు విజయవంతంగా ముగిసింది. మూడు రోజులుగా ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు రాయలసీమలోని వివిధ జిల్లాల నుంచి 3,900 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి తెలిపారు. కేజీసెట్-2కె24 ఎపి ఎంసెట్ తరహాలో నిర్వహించామని పేర్కొన్నారు. ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ఎపి ఎంసెట్ పరీక్ష ప్రశ్నలపై మంచి అవగాహన కలిగిందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలలో కల్పించిన వసతులు, భోజన సదుపాయాలు చక్కగా ఏర్పాట్లు చేయటం పట్ల,వారు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని)కి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. కేజీ సెట్‌నిర్వహణలో కళాశాల కరస్పాండెంట్ ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్, కే.ఎల్.ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.వి.రత్నమ్మ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ విభాగం సీనియర్ ఆఫీసర్ ఎల్. నాగరాజు, కేజీసెట్ 2కె24 కన్వీనర్,డీన్ ఆఫ్ అడ్మిషన్స్ టి. కిషోర్ కుమార్, కేజీసెట్-2కె24 కార్య నిర్వాహక సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు.

## బిజెపికి తగిన..

**(మొదటిపేజీ తరువాయి)**పార్టీలు పోటాపోటీగా ఎన్నికల బరిలో దిగుతున్నాయని చెప్పారు. టిడిపి ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన చేసిందని, వైసిపి జగన్ ప్రభుత్వం రెండుసార్లు శంకుస్థాపన చేసిందని పేర్కొన్నారు. ఇంత వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడల దని విమర్శించారు. ఉక్కు పరిశ్రమ వస్తే రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు యు వతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభి స్తాయని తెలిపారు. ఉక్కు పరిశ్రమను పక్కన పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పార్లమెంటు సాక్షిగా ఆమోదించిన ఉక్కు పరిశ్రమను మేనిఫెస్టోలో పొందుప రచకపోవడం బాధాకరమన్నారు. ఈ కుట్రను ప్రజలు అర్థం చేసుకుని ఓట్లు వినియో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అట కెక్కించారని విమ ర్శించారు. కేంద్ర ప్రభు త్వంతో 10 సం వత్సరాలు జతకట్టి ఉన్న వైసిపి హామీలను అమలు చేయించుకోవడంలో విఫ లమైందని చెప్పారు. ఈ ఎన్నికల్లో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని ప్రకటిం చలేదన్నారు. బిజెపి రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా కేంద్రం మోసం చేసిందని చెప్పారు. పోలవరం పూర్తయితే 181 టిఎంసిలు రాయలసీమకు నికర జలా లుగా ఉంటాయని తెలిపారు. 170 టిఎంసిలు నాగార్జునసాగర్ ఆయకట్టుకు మళ్లించవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే తీవ్ర జాప్యం చోటు చేసుకుందని, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐక్యవేదిక ఉపాధ్యక్షులు సత్తార్, కార్యదర్శి సిఆర్వి ప్రసాద్ రావు, కోశాధికారి అంజి, శ్రీను సభ్యులు కృష్ణ పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ నేత ఘన నివాళి

**గోపవరం :** బద్వేల్ పట్టణంలోని ఆర్‌సిఎం పాఠశాలలో దళిత నేత కానిస్టెంట్ వర్ధంతి కార్యక్రమం దళిత నాయకులు ఒవైసి ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముం దుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సొసైటీ అధ్యక్షులు సుద్దల పెంచలయ్య పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపాటి పిచ్చయ్య, పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో దళితుల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయులు ఎల్ డి కానిస్టెంట్ అన్నారు. ఆయన కడప జిల్లాలో హరిజన గ్రామాభిదయ సేవా సమితి స్థాపించారన్నారు. బద్వేలు నియోజకవర్గంలో వయోజన విద్యా కేంద్రాలు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి అట్లూరు మండలం వాసులకు దాదాపు 2000 కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారని చెప్పారు. ముందుగా ఆయన చిత్రపటానికి దళిత ప్రజా సంఘాలు, మైనార్టీ సంఘాలు, మహిళా, బీసీ సంఘాలు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ బాషా,విద్యావేత్త తలారి రత్నం, దళిత నాయకులు గొడుగు లూరు ప్రతాప్, కె.మురళి, డేవిడ్, ఆనం దరావు, చెవురమ్మ, సుబ్బమ్మ, పాల్గొన్నారు.

## అడ్మిషన్లు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కడప అర్బన్ :** ఇంటర్మీడియట్ విద్యా మండలి 2024-25 విద్య సంవత్సరానికి అకాడమిక్ కేడలండర్ ఇదివరకే విడుదల చేసిందని, నిబం ధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్ఐఒ బండి వెంకట సుబ్బ య్య ఒక పేర్కొన్నారు. జూనియర్ కళాశా లల్లో జూన్ 1లోగా ముందస్తు అడ్మిషన్లు చేపట్టినా, ముందస్తు అడ్మిషన్ల పేర్లతో డబ్బు లు వసూలు చేస్తున్నా, వేసవి సెలవులలో తం గతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్నా ప్రయివేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**ప్రజాశక్తి-రామాపురం**

ప్రస్తుత వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని జడ్పిటిసి మాసన వెంకటరమణ లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో గ్రామాలలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని వారు సూచించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ప్రభాకర్ మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల సర్పంచ్‌లసంఘం అధ్యక్షుడు అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, రామానుజులు, ధనలక్ష్మి, సరోజమ్మ, లక్ష్మీదేవి, సుల్తానా, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## 'మిట్స్'లో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం

**ప్రజాశక్తి-మదనపల్లి**

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం వారు జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం సీటా - 2024ను ఘనంగా జరుపుకున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనదపల్లి జల వనరులశాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ సిఆర్. రాజగోపాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సివిల్ ఇంజనీర్‌కు సివిల్ ప్రాజెక్టులో సెర్వే, నాణ్యత అంచనా, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ వంటివి చాల ఉపయోగపడుతాయని అన్నారు. ఈ దశలలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని సూచించారు. సుమారు యాభై సంవత్సరాల క్రితం, నీరు అనంతమైన వనరు అనే అభిప్రాయం ఉండేదని అన్నారు. అప్పటి జనాభా, ప్రస్తుత జనాభాలో సగం కంటే తక్కువ ఉండేదని, ప్రస్తుతం నదుల నుంచి తీసుకుంటున్న నీటి పరిమాణంలో మూడవ వంతు మాత్రమే అప్పట్లో అవసరమ య్యేదని అన్నారు. నేడు, నీటి వనరుల కోసం పోటీ పెరిగిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.కమల్‌బాషా మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్సపో, ఆటో క్యాడ్ డ్రాయింగ్, వెబ్ డిజైనింగ్ ఈవెంట్‌లలో పాల్గొనడానికి వచ్చారని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ దీపాం కర్‌రాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడానికి ప్రోత్సహించిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరికి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ లిప్స మిశ్ర, డాక్టర్ వై సుధీర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## 7న ఐటిఐలో జాబ్ మేళా

**ప్రజాశక్తి-తంబళ్లపల్లె**

మండలంలోని టిఎన్‌వి ఎంఆర్ఎన్ ప్రభుత్వ ఐటిఐలో శిక్షణ పొందిన విద్యార్థులకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిప్లమా డిగ్రీ పాసైన విద్యార్థులకు ఈనెల 7న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివా సులురెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాకు అర్హత కలిగిన విద్యార్థులు తమ విద్యా అర్హత ధ్రువ పత్రాలు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో పాటు బయోడేటా తీసుకరావాలని తెలి పారు. జాబ్ మేళాకు తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్ నుండి ప్రముఖ కంపెనీల హాజరవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జోరుగా పార్టీల ప్రచారాలు

## ప్రజల కష్టాలు తీరాలంటే టిడిపి రావాలి

**వీరబల్లి:** ప్రజల కష్టాలు తీరడంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాల సుబ్రహ్మణ్యం తమ్ముడు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మట్లి పంచాయతీలో సర్పంచ్ నాగార్జున ఆచారి ఆధ్వర్యంలో వడ్డేపల్లి, ఎల్లంపల్లి, తొగటపల్లి, బత్తిన వాండ్లపల్లి, పత్తి రాజు గారి పల్లి, దళితవాడ, అసాదివాండ్లపల్లి, పుల్లంరాజుగారిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి తిరుగుతూ ప్రజల వద్దకు వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, మరో మారు ఆయనను ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, రవిశంకర్, భూసయ్య నాయుడు పాల్గొన్నారు.

## 'కొరముట్ల'కు ఓటు అడిగే హక్కు లేదు

**ప్రజాశక్తి-రైల్వేకోడూరు**

స్థానిక ఎమ్మెల్యే కొరముట్లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఎన్‌డిఎ కూటమి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కొరముట్ల నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పి ఓటు అడగాలని పేర్కొన్నారు. కోడూరు-చిట్వేలి రోడ్డు వెడల్పు చేయాలని ఎన్నికల ముందే గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. సొంత గ్రామానికి ఒక్క రోడ్డు, లైటు కూడా వేయలేదని, ఉద్యాన పంటలకు ప్రసిద్ధిగాంచిన కోడూరు ప్రాంత రైతులకు ఆయన ఏమి చేశారో చెప్పాలన్నారు. గత ఎన్నికల ముందు అప్ప జ్యూస్ ఫ్యాక్టరీని ఆరు నెలల్లో ప్రారంభిస్తానని చెప్పారని, ఇంకా ఆరు నెలలు కాలేదా అని అన్నారు. పుల్లంపేట సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కోడూరుకు తరలించాలని ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు కోరుతున్న పట్టించుకోలేదని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాలకు ఆయన మోసం చేశారని అన్నారు. అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు.

## టిడిపిలో చేరిన ఎంపిపి

**కలకడ:** కలకడ మండల మాజీ ఎంపిపి, సీనియర్ వైసిపి నాయకులు వంగిమల్ల మధుసూదనరెడ్డి తన అనుచరులతో టిడిపిలో చేరారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోట పల్లి పంచాయతీ పాపిరెడ్డిగారి పల్లెలో వంగిమల్ల మధుసూదన రెడ్డి ఇంటిలో రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్‌కుమార్‌రెడ్డిలు కలిసి పార్టీలోకి ఆహ్వా నించినట్లు తెలిపారు. మధుసూదన రెడ్డి చేరికతో సుమారు మండలంలోని 500 కుటుంబాలు పార్టీలో చేరినట్లు తెలిపారు. వీరిలో 100 కుటుంబాలు ముస్లిం మైనారిటీ కుటుంబాలు ఉండ టం విశేషమని అన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయుడు, సురేష్, ఆది నారాయణరెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

## వంద కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**మదనపల్లి :** పట్టణంలోని స్థానిక జగన్‌కాలనీలో 100 కుటుం బాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ నెల13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. పవన్ కుమార్ రెడ్డికి అండగా ఉండి ఆయన విజయానికి కృషి చేస్తామని జగన్ కాలనీ ప్రజలు చెప్పారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత మద్దతు 'సుగవాసి'కే

**రాజంపేట అర్బన్ :** యువత సంపూర్ణ మద్దతు సుగవాసికేనని టిడిపి యువ నాయకులు పిడికిటి సంతోష్ అన్నారు. సంతోష్ చౌదరి, విజయకుమార్ చౌదరి ఆధ్వర్యంలో కూటమి పట్టణ యువత శుక్రవారం ఎబిచంద్రారెడ్డి గార్డెన్స్‌లో టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ తామంతా టిడిపి విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

## టిడిపి నుంచి వైసిపిలోకి చేరికలు

**తంబళ్లపల్లె:** మండలంలోని ఆర్.ఎన్‌తాండ గ్రామం, బోనాసివారిపల్లికి చెందిన 20 కుటుంబాల వారు పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపి నుంచి వైసిపిలోకి లోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేయాలని కోరారు.

## సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

**నందలూరు** : సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సోదరుడు భూమన శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ లోని పలు పలు వీధులలో ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజామోదం పొంది విజయవంతం అయ్యాయన్నారు. పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గడికోట వెంకటసుబ్బారెడ్డి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపిపి అనుదీప్ జయసింహ, అరిగె హరిబాబు, పల్లె గ్రీస్మంత్ రెడ్డి, ఆనాల మధుయాదవ్, గుణ యాదవ్, బేల్దారి నరేంద్ర పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ఆశీర్వదించండి

**తంబళ్లపల్లె :**నియోజకవర్గ అభివృద్ధి కోసం మరోకసారి వైసిపిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.

మండలంలోని కోసవారి పల్లి పంచాయతీలో సర్పంచ్ విజయలక్ష్మి, రఘునాథ్ వైస్ ఎంపిపి శ్యామల, కోటిరెడ్డి ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాజకీయ పార్టీలకు, కుల మతాలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని అన్నారు. ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగల్ విండో చైర్మన్ భార్గవరెడ్డి,శివశంకర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి, ఖాదర్‌బాషా, నారాయణరెడ్డి, శివారెడ్డి, షాధిక్ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని బలిజ వీధి,జై భీమ్ నగర్‌లో విస్తృత పర్యటన చేశారు. గడపగడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరిస్తూ మంచి జరిగింటేనే ఓటు వేయమని ప్రజలను కోరారు. కూటమితో వస్తున్న చంద్రబాబు నాయుడుకి తగిన గుణపాఠం చెప్పాలని సూపర్ సిక్సే కాదు, సూపర్ 100 పెట్టినా కూడా చంద్రబాబును ప్రజలు విశ్వసించరని అన్నారు. వైసిపి అండగా నిలిచి ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే తనను, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా ఉపా ధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, టౌన్ కన్వీనర్ సి.ఆర్.చిన్ని కృష్ణ, కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

## 5, 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు సదుపాయం

**ప్రజాశక్తి - కడప అర్బన్/రాయచోటి**

సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికోసం కల్పిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఎన్నికల అధికారులు వి.విజయ్ రామరాజు, అభిషిక్త్ కిషోర్ శుక్రవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. రెండు వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలను తెలిపారు. ఈనెల 5న ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఎపిఓ, ఓపిఓ ఎంఎలకు ఆయా నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఇతర జిల్లాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి జిల్లా స్థాయి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 6న పోలీసు పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు, ఇతర ప్రత్యేక విభాగాల (బిఎల్ఓలు, ఎస్ఎలు, కంట్రోల్ రూమ్ స్టాఫ్, ఆర్ఓలు, ఆఫీస్ స్టాఫ్, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, ఫొటోగ్రాఫర్లు, క్లీనర్లు) ఎన్నికల విధుల నిర్వర్తించే వారికి ఆయా నియోజకవర్గాల ఆర్ఓ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**6, 7న తేదీల్లో హోమ్ ఓటింగ్**

85 ఏళ్ళ పైబడిన ఓటర్లు, మంచానికి పరిమితమైన వికలాంగులు, కోవిడ్ ఎఫెక్టెడ్ ఓటర్లకు ఈ నెల 6, 7వ తేదీల్లో ప్రత్యేక పోలింగ్ సిబ్బంది ద్వారా ఇంటివద్దనే హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఓటు హక్కు ఉంటుందో ఆయా నియోజకవర్గాల ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉపయోగించుకున్న ఓటర్లు ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్ రోజున ఓటు వేయడానికి అనర్హులని తెలిపారు.

**వైఎస్ఆర్ జిల్లాలోని ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు..** 124 – బద్వేలు (ఎస్.సి.) : జడ్పి బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలు. 126 – కడప : మున్సిపల్ హైస్కూల్, గాంధీ నగర్, కడప. 129 – పులివెందుల : ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహోబిలపురం, పులివెందుల. 130 – కమలాపురం : బి.ఎస్.ఎస్.ఎస్. జడ్పి బాలికల ఉన్నత పాఠశాల, కమలాపురం. 131– జమ్మలమడుగు : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల. 132 – ప్రొద్దుటూరు : అన్ని బీసెంట్ మున్సిపల్ హై స్కూల్, టి.బి. రోడ్, ప్రొద్దుటూరు. 133 – మైదుకూరు : జడ్పి బాలుర ఉన్నత పాఠశాల, మైదుకూరు.

**ఇతర జిల్లాలోని వారికి** జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రం, మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల, జయనగర్ కాలనీ, కడప లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

**అన్నమయ్య జిల్లాలోని ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలు..**125–రాజంపేట : గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బోయినపల్లి, రాజంపేట, 127– కోడూరు (ఎస్సి) : హెచ్ఎంఎం హై స్కూల్ తహశీల్దార్ కార్యాలయం పక్కన, కోడూరు,128–రాయచోటి: గవర్నమెంట్ హై స్కూల్ డైట్, ఆర్టిసి బస్టాండ్ దగ్గర, రాయచోటి,162 – తంబళ్లపల్లె :జిల్లా పరిషత్ హై స్కూల్, అంగళ్లు, కురబలకోట మండలం,163 – పీలేరు : గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, పీలేరు, 164 – మదనపల్లి : బీటి గవర్నమెంట్ కాలేజ్, మదనపల్లి లో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఓటర్లకు 8వ తేది వరకు హోంఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహణను విజయవంతం చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఉక్కు సాకారం : సిపిఎం



ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే స్టీల్‌ప్లాంట్ వస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు పేర్కొన్నారు. శుక్రవారం మోరగుడి, పట్టణంలోని శివారెడ్డి కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ ఇండియా వేదిక అధికారంలోకి రావాలంటే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన తర్వాత అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. గడిచిన పదేళ్లల్లో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. విభజన చట్టం హామీల్లోని ప్రతి అంశాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తెచ్చు కోవాలంటే ఇండియా వేదిక అధికారంలోకి రావాలన్నారు. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కూడా అవసరమన్నారు. జమ్మలమడుగులో పాముల బ్రహ్మానందరెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దాసరి విజయ్, కమాల్‌బాషా, పోన్నతోట దివాకర్, రాజు, మున్నా పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు దగ్గర్లో విధులు కేటాయించాలి : యుటిఎఫ్

**ప్రజాశక్తి-రాయచోటి టౌన్**

2024 సాధారణ ఎన్నికల్లో మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులను సమీప నియోజకవర్గలలో ఎన్నికల విధులు ఉండేలా కేటాయించేలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్ డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మహిళా ఉద్యోగ ఉపాధ్యాయులను దగ్గరలోని నియోజకవర్గాలలో ఎన్నికల విధులు నిర్వచించేటట్లు సూచనలు చేస్తే జిల్లాలో ఒపిఓ బాధ్యతలు కేటాయించే సందరరేలో మహిళా ఉద్యోగ ఉపాధ్యాయులను 150 నుండి 200 కిలోమీటర్ల దూరంలో విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. కోడూరు నియోజకవర్గం నుండి బి.కొత్తకోట, తంబళ్లపల్లి, పెద్దమండెం మండలాల నుండి రైల్వేకోడూరు నియోజకవర్గానికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులను వారు పనిచేస్తున్న నియోజకవర్గానికి పక్కన లేదా సమీప నియోజకవర్గంలో ఎన్నికల విధులు కేటాయించేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. కొంతమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ వారి ఓటు ఇతర జిల్లాల్లో ఉన్నందువల్ల వారి పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడానికి అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఒక కేంద్రం ఏర్పాటు చేయాలనీ కోరారు. జిల్లా కేంద్రంతో పాటు వారు పనిచేస్తున్న లేదా వారి ఓటు హక్కు ఉన్న నియోజకవర్గంలో తమ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే విధంగా అవకాశం ఇవ్వాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగ ప్రక్రియ సుదీరెమైనది కావున ఇప్పటికే ప్రకటించిన మే నెల 5వ తేదీతో పాటు మే నెల 6వ తేదీ అంటే రెండు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సంక్షేమం అంటే చంద్రబాబుకు తెలియదు : మేయర్

**ప్రజాశక్తి- కడప అర్బన్**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నాడని కడప మేయర్, వైసిపి కడప జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు విమర్శించారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు బహిరంగ సభ పెట్టిన ప్రాంతం గతంలో ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉంది అనేది చూశారా లేదా అన ప్రశ్నించారు. 2014లో అనేక భూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక్క హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. సంక్షేమం అంటే చంద్రబాబుకి తెలియదన్నారు. అసెంబ్లీలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌ను అవమాన పర్చేలా బయటకు పంపారని చెప్పారు. ప్రజా క్షేత్రంలో జగన్ పాదయాత్ర చేసి నవరత్నాల పథకాల ద్వారా అధికారంలోకి వచ్చారని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో ప్రతి ఒక్కరికీ అండగా, మద్దతుగా ముఖ్యమంత్రి నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో మేయర్ గా తాను ఉన్నా ఒక్కరికీ కూడా న్యాయం చేయలేక పోయానని చెప్పారు. ఒక్క సంక్షేమ పథకాలు కూడా అమలు చేసే పరిస్థితి లేదని తెలిపారు. అవినీతి రహిత దిశగా జగన్ పాలన అందించారని తెలిపారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం జగన్‌ను ఆదర్శంగా తీసుకునేలా పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి బుగ్గవంక వాల్ నిర్మాణాల్లో రూ.1.50 కోట్లు అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, నాయకులు కరీముల్లా పాల్గొన్నారు.





# ఓటరు చేతిలో వైఎస్ కుటుంబ పంచాయితీ


## వైఎస్ కుటుంబంలో రాజకీయ చదరంగం - ఒకరిపై మరొకరు మాటలు.. రాతల యుద్ధం

**ప్రజాశక్తి-పులివెందుల టౌన్**

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య తర్వాత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత వివేక హత్యకు సూత్రధారులు ఎవరో తేల్చక పోవడంతో వారి కుటుంబంలో రాజకీయ చదరంగం ప్రారంభమైంది. వైఎస్.షర్మిలకు రాజకీయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎటువంటి ప్రాధాన్యత కల్పించక పోవడంతో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్‌టిపి పార్టీని స్థాపించడంతో వైఎస్.విజయమ్మ వైసిపి గౌరవ అధ్యక్షులుగా రాజీనామా చేశారు. అప్పటినుంచి వైఎస్ కుటుంబం మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున వైఎస్ కుటుంబంలో రెండుగా చీలిక ఏర్పడి రాజకీయ రంగప్రవేశం చేశారు. రాష్ట్రంలో పిసిసి అధ్యక్షులుగా వైఎస్ షర్మిల బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి వైఎస్ కుటుంబంలో చీలికలు ఏర్పాడ్డాయి. షర్మిల కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగడం, వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వైసిపి తరపున వైఎస్. అవినాష్‌రెడ్డిని బరిలోకి దింప డంతో ఓటర్ చేతిలోకి వారి కుటుంబ పంచాయితీ అయిపోయిందని చెప్పవచ్చు. వైఎస్ వివేక కుమార్తె సునీతకు షర్మిల మద్దతు తెలపడంతో వైఎస్ కుటుంబం మధ్య విభేదాలు మరింత తీవ్రతమయ్యాయి. బహిరంగంగానే ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేసుకుంటూ వచ్చారు. బహిరంగ లేఖలు కూడా రాయడం జరిగింది. వైఎస్ఆర్ బతికుండగా రాజకీయ చరిత్రలో వైఎస్ కుటుంబానికి ఉన్న విలువ తెలియంది కాదు. వైఎస్ఆర్ బతికుండగా అందరూ ఒకే తాటిపై ఉండే వారు. ఏది చేసినా ఉమ్మడి కుటుంబం ద్వారానే జరిగేది. వైఎస్ఆర్ మరణం తర్వాత వైఎస్ కుటుంబంలో రాజకీయ చిత్ర పటమే మారిపోయింది. జగన్ కాంగ్రెస్‌తో విభేదించి సొంత పార్టీని పెట్టడం జరిగింది. 2011లో పులివెందుల అసెంబ్లీ స్థానంలో వైఎస్ విజయమ్మకు వ్యతిరేకంగా వైఎస్ వివేకానందరెడ్డి పోటీ చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో వైఎస్ విజయమ్మ భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. తర్వాత వైఎస్ వివేకానందరెడ్డి వైసిపిలో చేరడం జరిగింది. తర్వాత వైఎస్ జగన్‌ను కాంగ్రెస్ పార్టీ జైల్లో పెట్టడంతో పార్టీని వైఎస్ విజయమ్మ, షర్మిల, భారతి, వివేక కుటుంబ సభ్యులంతా కాంగ్రెస్‌తో పోరాటం చేశారు. 2019లో వివేకానందరెడ్డి హత్యకు గురైన తర్వాత కుటుంబ వ్యవహారాల్లో పూర్తి స్థాయిలో బేధాభిప్రాయాలు ప్రారంభమయ్యాయి. రాజకీయాలకు దూరమయ్యారు. వైసిపి అధ్యక్షులుగా ఉన్న విజయమ్మ ఆ పదవికి రాజీనామా చేశారు. నా ప్రమేయం లేకుండానే నేను చెప్పినట్లుగా ప్రకటనలు వెలువడటం నాకు ఇష్టం లేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో షర్మిల పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఐదేళ్ల కాలంలో జగన్ చిన్నాన్న హత్య విషయాన్ని పట్టించుకోవడం లేదని, ఎవరైతే హత్యకు సహకరించారో వారినే ముఖ్యమంత్రి హోదాలో జగన్ కాపాడుతున్నారని వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మ, కుమార్తె సునీత, వైఎస్ఆర్ కుమార్తె షర్మిల మాట్లాడటం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనాలకు దారి తీసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తూ మాట్లాడిన మాటలు కుటుంబ సభ్యుల్లోని మనసుల్లో మరింత ఆందోళనకు కారణమయ్యాయి. అవినాష్‌రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారు. అవినాష్ ఏ తప్పూ చేయలేదని నాకు నమ్మకముంది. అందుకే కడప పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఇచ్చానని పులివెందుల నామినేషన్ సభలో జగన్ పేర్కొన్నారు. అవే కాకుండా పసుపు చీర కట్టుకొని వాళ్ల కుట్రలో భాగమైన వీళ్లా వైఎస్ వారసులు అంటూ పరోక్షంగా వైఎస్ షర్మిల, సునీతలపై విమర్శలు గుప్పించారు. వైఎస్ కుటుంబంపై కుట్రలు చేసిన కాంగ్రెస్‌తో చేతులు కలిపారని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలపై స్పందించిన వైఎస్ సౌభాగ్యమ్మ తన మనసులోని బాధను బయటకు చెప్పేందుకు ముఖ్యమంత్రికి ఒక బహిరంగ లేఖ రాశారు. నీ తండ్రి వైఎస్ఆర్ చనిపోయినప్పుడు ఎలాంటి బాధను అనుభవించావో, మీ చిన్నాను కోల్పోయిన నీ చెల్లెలు సునీత కూడా అంత కంటే ఎక్కువ బాధను అనుభవించింది. మనో వేదనకు గురైంది. మీ చిన్నాన్న హత్యకు కారణమైన వాళ్లకు నువ్వు రక్షణగా ఉండటం ఏమిటని ఆ లేఖలో జగన్ని ప్రశ్నించారు. న్యాయం కోసం పోరాడే చెల్లెళ్లను హేళనగా మాట్లాడుతుంటే తనకు బాధగా ఉందనే భావనను లేఖలో ఆమె చెప్పారు. నీ పత్రిక, చానల్లో కూడా హత్యను వక్రీకరించి చెప్పడం చెల్లెళ్ల గురించి మరొకరు ఇష్టాను సారంగా మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకోవడం కూడా నా మనసును మరింతగా బాధపెడుతుందనేది ఆమె లేఖలోని మరో అంశం. హత్యకు కారకులైన వారికి టికెట్ ఇవ్వడం బాధగా ఉందని, న్యాయం, ధర్మం వైపు నిలబడాలని వేడుకొంటున్నానని ఆమె లేఖలో కోరడం విశేషం. వైఎస్ అవినాష్ తల్లి లక్ష్మి సౌభాగ్యమ్మకు ప్రతి లేఖ రాయడం జరిగింది. అనవసరంగా మా కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని, బాధ పెట్టడం జరుగుతుందని నిజం తెలుసుకోకుండా ఆరోపణ చేయడం తగదన్నారు, వైఎస్ వివేకా వైఎస్ విజయమ్మపై పోటీ చేసినప్పుడు వైఎస్ జగన్ ఎంత బాధ పడ్డాడో మీకు తెలియదా? దొంగే దొంగ అంటే దొంగ ఎలా దొరుకుతాడు అని ప్రశ్నించింది. మాటలు, లేఖలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. క్షేత్రంలో అన్నా చెల్లెళ్ల మాటల తూటాలు దుమారం రేపుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్ చెల్లెలు షర్మిలపై కానీ , సునీత పై కానీ నేరుగా విమర్శలు గుప్పించకుండా తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు వీళ్లను రాజకీయ పావులుగా వాడుకుంటున్నాయని తన ఎన్నికల ప్రసంగాల్లో చెబుతున్నారు. అయితే షర్మిల కానీ సునీత కానీ ముఖ్యమంత్రే తప్పు చేశారని, మా అన్నే మా నాన్న హత్యకు బాధ్యత వహించాలని నేరుగానో మాట్లాడుతున్నారు. ఈ కుటుంబ సభ్యుల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం తమ గుండెల్లోతుల్లో నుంచి పుటుకొస్తున్న ఆవేదన అని రాజకీయ పరిశీలకుల్లో కొందరు వ్యాఖ్యానిస్తుండగా అధికారం కోసం జరిగే పోరాటంలో ఇలాంటి ఘాటు వ్యాఖ్యలు అప్పుడప్పుడూ ఉంటాయని పరిశీలకుల్లోని మరి కొందరు వ్యాఖ్యానిస్తుండటం విశేషం. తన బిడ్డ ఏమైతే కోరుకుంటున్నారో ఆ కోర్కెను నెరవేర్చే విధంగా తగిన ఆశీర్వాదాలు ఇవ్వాలని వైఎస్ విజయమ్మ కోరుకుంటోంది. కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వైఎస్ఆర్ అభిమానులు నాకు అండగా నిలవాలని షర్మిల కోరుతోంది. నా తండ్రిని హత్య చేసిన హంతకులను శిక్షించడంలో మా అన్న జగన్ ముఖ్యమంత్రిగా తన కర్తవ్యాన్ని నిర్వహించాలని సునీత కోరుతోంది. చిన్నాన్నను చంపిన వారిని ఎందుకు వెనుకేసుకొస్తున్నావంటూ ఆవేదనతో ప్రశ్నిస్తోంది జగన్ చిన్నమ్మ సౌభాగ్యమ్మ. ఇవన్నీ చూస్తుంటే కుటుంబ సభ్యుల్లోనే ఒకరిని ఒకరు ప్రశ్నించుకోవడం, బాధపడటం చూస్తుంటే రాజకీయాల్లో ఇవన్నీ సహజమేనని ఓటర్లు తేలిగ్గా తీసుకుంటారా? వైఎస్ కుటుంబంలో ఎందుకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయనే అంశాన్ని తీవ్ర పరిగణలోకి తీసుకుంటారా వేచి చూడాల్సిందే.









# ఓటు వేసిన విభిన్న ప్రతిభావంతులు

**ప్రజాశక్తి-పెద్దమండ్యం**

ఎన్నికల కమిషన్ వికలత్వం 90 శాతానికి పైగా ఉన్నారికి ఇంటి వద్ద ఓటు వేసే ప్రక్రియ ప్రవేశ పెట్టింది. మండలంలో 25 మంది విభిన్న ప్రతిభావంతులు ఓటు హక్కు కలిగి ఉండగా 14 మంది తమ ఇంటిలోనే ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియను అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పర్యవేక్షించారు. మండలంలోని పెద్దమండ్యంలో ఒకరు, ముసలీకుంటలో ముగ్గురు, దిగువపల్లిలో ఒకరు, సిగొల్లపల్లిలో ఒకరు, రామానాయిక తండాలో ఒకరు, కలిచెర్లలో 8 మంది, సిద్ధవరంలో ముగ్గురు, శివపురంలో ముగ్గురు, వెలిగల్లులో ముగ్గురు చొప్పున ఓటు హక్కును వినియోగించుకున్నారు. 4వ తేదీ లోగా అధికారులు వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయిస్తారని చెప్పారు. శుక్రవారం మండలంలో 14 మంది విభిన్నప్రతిభావంతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తురకపల్లిలో ఓటువేస్తున్న విభిన్న ప్రతిభావంతుడు

# హోరెత్తిన ఎన్నికల ప్రచారం



గడికోట శ్రీకాంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న చాకిబండ గ్రామస్తులు

## చాకిబండలో 'గడికోట' ఇంటింటి ప్రచారం

**ప్రజాశక్తి-చిన్నమండెం**

మండల పరిధిలోని చాకిబండలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, మాజీ జడ్‌పిటిసి కుటుంబ సభ్యుడు కంచెంరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చాకిబండ గ్రామమంతా ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి వివరిస్తూ వైసిపి ప్రభుత్వాన్ని మరొకమారు అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసిపి నాయకుడు రంగారెడ్డి, బాబురెడ్డి, సర్పంచ్ జమీలా బేగం, ఎంపిటిసి శ్రీరాములు, జెసిఎన్ కన్వీనర్ చుక్కా అంజన్నప్ప ,జిన్నాసేవా సంస్థ అధ్యక్షుడు జిన్నా షరీఫ్, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాయచోటి :** వైఎస్.జగన్‌తోనే సంక్షేమ పథకాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి శివలలితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నముక్కపల్లి, పూల తోటపల్లి దళితవాడలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ లలితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందడంతో పాటు వైసిపి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డిని, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎపిఐఐసిసి డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్‌పిటిసి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ సలహా సభ్యులు రవిరాజు, ఎన్‌జిఒ వెంకటరెడ్డి కుమార్తె జలజ, శివలలిత, సుమలత, లక్ష్మి, వైసిపి నాయకులు సౌజన్య, సింధు, ఫాతిమా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి మేనిఫెస్టోతో వైసిపి కనుమరుగు : టిడిపి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఎన్‌డిఎ కూటమి మేనిఫెస్టోతో వైసిపి కనుమరుగు కావడం ఖాయమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి గెలుపు కోసం నగరంలోని 47వ డివిజన్ తాజ్ కాట నుంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో దెబ్బతో వైసిపి గాలిలో కొట్టుకొని పోవడం ఖాయమని తెలిపారు. కూటమి అభ్యర్థులందరూ దాదాపు 160 మంది గెలుస్తారని జోస్యం చెప్పారు. కచ్చితంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తారని తెలిపారు. మహిళ ఎక్కడికి వెళ్లిన ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం చేయొచ్చన్నారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి రూ.3వేలు, వికలాంగులకు నెలకు రూ.6 వేలు, పింఛను, వృద్ధులకు రూ.4వేలు పింఛను అందిస్తారని చెప్పారు. ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు అందాలంటే మళ్ళీ నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, నగర ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, దస్తగిరి, మహిళా నాయకులు పావని, సుప్రియ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి

## ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

**ప్రజాశక్తి- పోరుమామిళ్ల**

ఇండియా వేదిక అభ్యర్థులలైన షర్మిలను, విజయ్‌జ్యోతిని గెలిపించాలని వైఎస్. వివేకా కుమార్తె డాక్టర్ సునీత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని బూరగమనిపల్లె నుంచి గానుగ పెంట వరకు విజయ జ్యోతి ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానంద రెడ్డి ఎంతో మంచి మనిషి, అలాంటి వారిని పొట్టన పెట్టుకున్నారన్నారు. హంతకులు చట్టసభల్లోకి వెళ్ళకుండా ఉండాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి షర్మిలను గెలిపించాలన్నారు. ప్రజలందరూ న్యాయం వైపు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్, సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,సిపిఎం, సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాశక్తి - కడప అర్బన్**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న గౌస్‌పీర్

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ గౌస్ పీర్ అన్నారు. శుక్రవారం నగరంలోని చిన్నచౌక్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభి వృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన స్పందన వస్తుందని తెలిపారు. ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరగేలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కడప ఎంపీ అభ్యర్థిగా వై.ఎస్. షర్మిలమ్మకు, కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్‌ఖాన్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పతి కోసం సతి ప్రచారం

**ప్రజాశక్తి-చెన్నూరు**

పతి విజయం కోసం సతి ఎన్నికల ప్రచారం చేశారు.శుక్రవారం చెన్నూరులోని కొత్త గాంధీనగర్, అరుంధతినగర్, బెస్తకాలనీలలో కమలాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథ్‌రెడ్డి సతీమణి అరుణమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న నిర్వహించబోయే ఎన్నికల్లో తన భర్తకు, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్. అవినాష్‌రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట కోడలు నవ్యతేజ, ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి, జడ్‌పిటిసి దిలీప్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

**ప్రజాశక్తి- గోపవరం**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో శివానగర్‌లో శుక్రవారం మాజీ కౌన్సిలర్ ఉంటా నరసింహులు, గాలిబోయిన వెంకటరమణ, సుబ్బ రామయ్య, పుత్త వేణు ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని కల్ల బొల్లి మాటలు చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అన్నారు. నిరుద్యోగుల కోసం జనవరిలో జాబ్ కేలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇస్తామని ఒక ఉద్యోగం ఇవ్వలేదన్నారు. మెగా డిఎస్‌సి అని చెప్పి ఒక టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న రైతులకు సాగు నీరు అందాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, రంగయ్య, మహబూబ్ బాషా, కాట్రాజు, మున్సిపల్ కార్యదర్శి చిన్ని, సుబ్బారావు, నందా రమేష్, శ్రీనివాసులు, సాయి పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



ప్రచారం నిర్వహిస్తున్న బిటెక్ రవి, నాయకులు

## జూన్ 4న దేశమంతా పులివెందుల వైపు చూస్తుంది

**- టిడిపి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బి.టెక్ రవి**

**ప్రజాశక్తి - లింగాల**

ఈనెల 13న ఎన్నికల తర్వాత వచ్చే 4వ తేదీన దేశం మొత్తం పులివెందుల వైపు చూస్తుందని టిడిపి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి తెలిపారు. మండలంలోని మురారిచింతల, అంబకపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన, లత, భరత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసుకునే వెసులుబాటు సౌకర్యం ఉందన్నారు. పులివెందుల ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. ఏ ఊరు వెళ్లిన ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

పులివెందుల నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి కృష్ణా జలాలు అందించిన నాయకుడు చంద్రబాబు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తుగట్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5 నుంచి ఉద్యోగస్తుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సంబంధించి అందరూ ఆలోచించాలన్నారు. పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి, పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఉచిత ఇసుక, రైతులకు సబ్సిడీ, అన్న క్యాంటీన్లు, ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. 2019 ఎన్నికల్లో టిడిపికి మద్దతు ఇవ్వకుండా ఈ ప్రాంతవాసులు జగన్మోహన్‌రెడ్డికి 90 వేలు మెజార్టీ ఇచ్చారన్నారు. ఆయన ఈ ప్రాంత వాసులకు ఏమి చేయలేదన్నారు. పులివెందుల ప్రజలు ఆలోచించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తనను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన చంద్రబాబుకు, నారా లోకేష్‌కు, అచ్చెన్నాయుడుకు, సహకరించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి, బీటెక్ రవికి మధుసూదన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కౌన్సిలర్ సరితారెడ్డి టిడిపిలో చేరిక

**ప్రజాశక్తి - పొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)**



టిడిపిలో చేరిన వారితో వరదరాజులరెడ్డి

ఎన్నికల నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీల పిరాయింపులు, చేరికలు, అలకలు, బుజ్జగింపులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితారెడ్డి ఆమె భర్త మాజీ కౌన్సిలర్ చింత కుంట జయలింగారెడ్డి ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. నడింపల్లిలోని సమితి ఆఫీసు దగ్గర వీరి నివాసానికి విచ్చేసిన వరద వారికి కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వరద మాట్లాడుతూ కౌన్సిలర్ సరిత, ఆమె భర్త జయలింగారెడ్డిచేరిక వల్ల టిడిపికి లబ్ధి చేకూరుతుందన్నారు. క్రియాశీలక నాయకులైన విఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, మూలె రామసుబ్బారెడ్డి, చౌటపల్లి లక్ష్మిరెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, జనసేన నాయకులు జిలాన్, పలువురు బిజెపి నాయకులు, 17వ వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రెయినేజీ వేశారు.. కప్పులు మరిచారు

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**



పైకప్పు లేకుండా ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ

నగర పంచాయతీ పరిధిలోని 11వ కౌన్సిల్ వార్డులో మురుగునీరు రోడ్ల వెంబడి పారుతూ ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. 2019 ఎన్నికల ముందు వైసిపి నాయకులు సెంటర్ డ్రెయినేజీని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఏళ్ళు గడుస్తున్నా నాయకులు పట్టించుకోక పోవడంతో ప్రజలు నగర పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ అధికారులు 2024 జనవరి నెలలో సుమారు రూ.15 లక్షలతో 150 మీటర్ల మేరా సెంటర్ డ్రెయినేజీ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. శిఖా కన్స్ట్రక్షన్స్ అనే కాంట్రాక్టు సంస్థ పనిని దక్కించుకొని నాలుగు నెలలు గడుస్తున్నా పని మాత్రం పూర్తి చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై మ్యాన్‌హోల్ తెరిచి ఉండడంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఈ సమస్యను ఫిర్యాదు రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మ్యాన్‌హోల్‌పై కప్పులు వేయాలని కోరుతున్నారు. మున్సిపల్ ఎఇ సురేష్ బాబుని వివరణ కోరగా.. మ్యాన్‌హోల్‌పై కప్పులకు సంబంధించి దిమ్మెలను తయారు చేశామని, క్యూరింగ్ కోసం ఆలస్యమవుతోందని తెలిపారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఎఇ వివరించారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఏర్పాటు చేసుకుందాం



ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

రాష్ట్రంలో సంక్షేమం పథకాలు మళ్లీ కొనసాగాలంటే మరో మారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని, ఆయన చెప్పింది చేస్తాడని వైసిపి కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం నియోజకవర్గంలోని తొండూరు మండలం మల్లెల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మీ సహాయ సహకారాలు అందజేయాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి జగన్ మోహన్‌రెడ్డిని, ఎంపీగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఒక్క జగన్‌ను ఎదుర్కోలేక అన్ని పార్టీలు ఏకమై ఈరోజు కక్షపూరితంగా అబద్ధపు హామీలు, అబద్దాన్ని పదేపదే చెబుతూ నిజం చేయాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. మీ అండ ఉంటే మాకు ఏ పార్టీతో కూటమి అవసరం లేదని, మీరే మా బలగం.. మా బలం అని ఎంపీ తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు రవికుమార్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖాజీపేట :** వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే ఎన్.రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులు బృందాలుగా ఏర్పడి ఒక్కో పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని బి.కొత్తపల్లె పంచాయతీలో సర్పంచ్ జి.సుబ్బమ్మ, వైపిపి జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి, నాయకులు రాంగోపాల్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, జంపన గంగిరెడ్డి, కుమ్మరి కొట్టాలు వైసిపి నాయకులు గాజులపల్లె నాగిరెడ్డి, భాగ్య తదితరులు ప్రచారం చేపట్టారు. ప్రజలకు సంక్షేమ పాలన అందాలంటే జగన్మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు.



ప్రచారంలో సర్పంచ్ జి.సుబ్బమ్మ, నాగిరెడ్డి

**బ్రహ్మంగారిమఠం :** సోమిరెడ్డిపల్లి గ్రామంలో ఎత్తపు వారు శుక్రవారం ఏర్పాటు చేసిన రిసెప్షన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ఎంపిపి వీరనారాయణ రెడ్డి, జడ్పీటిసి ముత్యాల రామగోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గొల్లపల్లి, తోట్లపల్లి వాసులు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో సోమిరెడ్డిపల్లి వైసిపి నాయకులు పోచంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి (దొడ్ల ఐస్ క్రీమ్ పార్లర్ ), రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎల్లటూరు శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

**మైదుకూరు :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి విజయం తథ్యమని వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 8, 9వ వార్డుకు చెందిన ముస్లింలు శుక్రవారం దాదాపు 100 కుటుంబాలు టిడిపి నుండి వైసిపిలో చేరాయి. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎస్.రఘురామిరెడ్డి వీరికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడిచిన నాలుగున్నర సంవత్సరంలో చేసిన అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా టిడిపి నుండి వైసిపిలో చేరుతున్నారని అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అపూర్వ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదిన దస్తగిరి, రాష్ట్ర నూర్ బాషా సంఘం చైర్మన్ రసూల్, వైసిపి నాయకులు మూల భరత్‌కుమార్ రెడ్డి, షరీఫ్, పట్టణాధ్యక్షుడు లింగన్న, కో-ఆప్షన్ నెంబర్ ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి, షౌకత్ అలీ, అక్బర్, బ్యాటరీ ఖాదర్, జాఫర్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చక్రాయపేట :** వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం సురభి గ్రామం నాగలగట్టుపల్లి మెయిన్ రోడ్డులో సురభి సింగల్ విండో అధ్యక్షుడు సురేష్‌కుమార్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, సచివాలయ కన్వీనర్ కె రామచంద్ర, మహదేవపల్లి సర్పంచ్ ఊరిమిండి శ్రీనివాసులు, గొట్లమెట్ల సర్పంచ్ మల్‌రెడ్డి, లోమడ జనార్ధన్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**జమ్మలమడుగు రూరల్ :** ఈనెల 13న ప్రజాపాలనకు అనుకూలంగా ఓటు ద్వారా మద్దతు ఇవ్వాలని వైసిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ పరిధిలో 20వ వార్డులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటు వేయమని చెప్పే దమ్మున్న ముఖ్యమంత్రి మన జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ప్రభుత్వం వల్ల మేలు జరిగితేనే ఓటు వేయమని అడిగిన చరిత్ర లేదన్నారు. అలాంటి చరిత్రను తిరగరాసిన జగనన్నకు మళ్లీ అవకాశం ఇస్తే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పేరు చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రజా సంక్షేమం ప్రధాన ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడేలా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని తనకు ఎమ్మెల్యేగా 4వ నెంబర్‌పై, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి 1వ నెంబర్‌పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బడి గింజల చంద్రమౌళి, వైసిపి యువనేత హృషికేశవరెడ్డి, ఉప్పలపాటి యోబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్ రెడ్డి

## 16 మంది వాలంటీర్లు రాజీనామా

**ప్రజాశక్తి - లింగాల**

మండలంలో శుక్రవారం 16 మంది గ్రామ వాలం టీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ జ్యోతిష్ణకు అందజేశారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ వాలంటీర్లు ఎక్కడా విధులు నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు మండలంలోని కోమ న్నూతలలో నలుగురు, పెద్దగుడాలలో ముగ్గురు, మురారి చింతలలో ఒక్కరు, ఇప్పట్లలో నలుగురు, వెల్లిదండ్లలో నలు గురు వాలంటీర్లు రాజీనామా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## డిఎల్‌ను కలిసిన వైఎస్.షర్మిల

**ప్రజాశక్తి - ఖాజీపేట**

కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిల శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. మర్యాద పూర్వకంగానే తాను డిఎల్ రవీంద్రారెడ్డిని కలిసినట్లు షర్మిల తెలిపారు. మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి బుధవారం కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు ఓటు వేయాలని తాను నిర్వహించిన మీడియా సమావేశంలో వ్యక్త పరిచిన నేపథ్యంలో ఇరువురు భేటీ అయినట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు తులసిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

**వేంపల్లె :** సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అలిరెడ్డిపల్లె, తూపల్లె, కుమ్మరాంపల్లె, వీరన్న గట్టుపల్లె గ్రామాల్లో తులసిరెడ్డి, పులివెందుల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ధృవ కుమార్‌రెడ్డి, వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, రామకృష్ణ వినయ్‌కుమార్, మదార్, బద్రి, రవి, పలువురు నేతలు పాల్గొన్నారు.

### నోటీసు

**మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**హెచ్.ఎం.ఓ.పి. నెం: 64/2023**

పెద్దింటి చంద్రకళ ...... పిటీషనర్

వర్సెస్

కూర్మారాయుని వీరాంజనేయులు ..... రెస్పాండెంట్టు,

కూర్మాయుని వీరాంజనేయులు
తండ్రి: నారాయణస్వామి
కమ్మవారిపల్లి గ్రామం, పోరుమామిళ్ల మండలం,
వైఎస్ఆర్ కడప జిల్లా.

ఇందు మూలముగా పత్రికా ముఖంగా తెలియజేయుట ఏమనగా పై నెంబరు దావాలో పిటీషనర్/వాది అయినటువంటి పెద్దింటి చంద్రకళ రెస్పాండెంట్/ప్రతివాది అయినటువంటికూర్మారాయుని వీరాంజనేయులుపై విడాకుల కొరకు హెచ్.ఎం.ఓ.పి. 64/2023 ద్వారా దావా దాఖలు చేయగా కోర్టు వారి ద్వారా ప్రతివాది అయిన కూర్మారాయుని వీరాంజనేయులుకు ఎన్ని పర్యాయ ములునోటీసులు జారీ చేసిననూ ప్రతి స్పందన లేనందుల వలన ఈ నెల అనగా 09-05-2024వ తేదీన ప్రతివాది/రెస్పాండెంట్ హాజరు కొరకు వాయిదా ఉన్నందున మీరు తప్పని సరిగా మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి యందు హాజరు కావలసినదిగా కోర్టు వారు ఆదేశించియున్నారు.అట్లురాని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
**నూతలపాటి దేవరాజ్**
న్యాయవాది, మార్కాపురం



అన్నదానం చేస్తున్న రామ్‌నాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

పట్టణ పరిధిలోని రంగాపురం సమీపంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం లింగాల మండలం కర్ణపాపాయపల్లి గ్రామానికి చెందిన వెన్నపూస రామనాథరెడ్డి కుమారుడు హనీష్‌రెడ్డి ఏడవ జన్మదిన సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మల్లేశ్వరి, ఉమాదేవి పాల్గొన్నారు.

**చక్రాయపేట :** రాయచోటి-వేంపల్లి మెయిన్ రోడ్డు నాగులగుట్టపల్లి, దేవరగుట్టపల్లి మధ్యలో వెలసిన శ్రీరాముని తల్లిదండ్రులైన కౌసల్య సుమిత్ర కైకేయి దశరథ మహారాజు స్వామి దేవస్థానంలో శుక్రవారం సోము చంద్రశేఖర్ అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి శనివారం కూడా దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కౌసల్యాదేవి పరిణయం పారాయణం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భాగవత ఉత్తములు గొందిపల్లి నారాయణరెడ్డి, ఓబయ్య, రాజు, రంగనాథ, ఆలయ ధర్మకర్త సోమ రామసుబ్బయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య పాల్గొన్నారు. దశరథ మహా రాజు స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అభివృద్ధి జరిగి ఉంటేనే ఆదరించండి

**ప్రజాశక్తి - చాపాడు**

వైసిపి పాలనలో అభివృద్ధి జరిగి ఉంటేనే ప్రస్తుత ఎన్నికల్లో ఆదరించాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపల్లె, పల్లవోలు, బద్రిపల్లె, టిఒ పల్లె గ్రామాల్లో వారు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిదేళ్ల వైసిపి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైసిపికి పట్టం కడితే సంక్షేమ పథకాలు తిరిగి అందుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు.

**ఎంపీ సమక్షంలో పలువురు వైసిపిలోకి..**

నాగులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సానా లక్ష్మి నరసింహారెడ్డి, రమణారెడ్డి, టిఒపల్లె రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్షుమయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీ మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు శాంతరాజు, జయరామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, పివి రమణారెడ్డి, ఎస్ఆర్ బాల నరసింహారెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, మోహన్‌రెడ్డి, మాధవ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ప్రసాద్, రమణయ్య, కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గంగులయ్య, మహేశ్వర్ రెడ్డి, రామాంజనేయుల రెడ్డి, పుల్లయ్య, శివ, ఎల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎంపీ, ఎమ్మెల్యే, నాయకులు

# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

విధుల్లో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ట్రాన్స్‌కో ఎస్ఇ ఎస్.రమణ హెచ్చరించారు. స్థానిక కోవెలకుంట రోడ్డులోని రంగనాథ స్వామి ఫంక్షన్ హాల్‌లో జమ్మలమడుగు, ముద్దనూరు, మైలవరం, పెద్దముడియం మండలాల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ సంస్థ తరపున మనం ప్రజలకు చేయవలసిన సేవలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని, ఒక్క క్షణం కరెంటు పోయినా ప్రజలు భరించే స్థితిలో లేరన్నారు. విద్యుత్ సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పెరుగుతున్న ఎండల కారణంగా విద్యుత్ వాడకం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతూ పోతోందన్నారు. లోవోల్టేజి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. నెలలోపు లైన్లలో మళ్లీ సమస్యలను గుర్తించండి.. ముందుస్తు మరమ్మతులు చేయండని సూచించారు. అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యంతోనే అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. విద్యుత్ పనులు చేసేటప్పుడు భద్రత నియమాలు పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశించిన పోలింగ్ బూత్‌ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను, లైన్లను ముందస్తుగా మరమ్మతులు చేయాలన్నారు.రైతుల విద్యుత్ సమస్యలపై స్పందించి సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంతో పని చేయాలన్నారు. బకాయి వసూళ్లలో రాజీ పడొద్దన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇఇ శ్రీనివాసులరెడ్డి, డిఇఇ రాజగోపాల్, ఎఎఒ రాధమ్మ, అకౌంట్స్ సిబ్బంది, ఎఇలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఇ ఎస్.రమణ

## ప్రశాంత ఓటింగే లక్ష్యం

**ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప జిల్లా అడిషనల్ ఎస్‌పి కృష్ణారావు, డిఎస్‌పి మురళీధర్, వన్ టౌన్ సిఐ శ్రీకాంత్, ఎస్ఐ మంజునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈశ్వర్‌రెడ్డి నగర్, పెన్నా నగర్, హైదర్ ఖాన్ వీధి ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని, ప్రజల్లో భరోసా కల్పించారు.



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



విద్యార్థిని అభినందిస్తున్న ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా


## ట్రిపుల్‌ఐటి విద్యార్థి గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్‌కు ఎంపిక

**ప్రజాశక్తి - వేంపల్లె**

గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్‌కు మహమ్మద్ నబీ అజాద్ అనే విద్యార్థి ఎంపికైనట్లు ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీకి చెందిన మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థి మహమ్మద్ నబీ ఆజాద్ ప్రపంచ వ్యాప్తంగా ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ రంగంలో ఎంపిక చేసిన 1000 ప్రాజెక్ట్‌లలో మహమ్మద్ నబీ అజాద్ ప్రతిభ చాటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విద్యార్థి మహమ్మద్ నబీ అజాద్‌ను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, హెచ్ఓడి రవి, డీన్ రత్నకుమారి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 గంటలపాటు చేసిన ప్రయత్నానికి గుర్తింపుగా తమ కళాశాల విద్యార్థికి రూ.2,50,000 వరకు జీతం సంపాదించి పెట్టిందని తెలిపారు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో మరింత రాణించాలని డైరెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌సి ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ వినోద్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సిఎం సభకు వస్తే కొడతారా..?

## రౌడీయిజం చేసి కండువా వేస్తారా : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

**ప్రజాశక్తి - మైదుకూరు**

సిఎం జగన్ సభకు వస్తే కొడతారా, రౌడీయిజం చేసి పార్టీ కండువా వేస్తారా అని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. వైసిపి అభిమానంతో చాపాడు మండలం ఖాదర్‌పల్లికి చెందిన జాఫర్ మైదుకూరులో గత నెల 30న నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు వస్తే జీర్ణించుకోలేని అదే గ్రామానికి చెందిన వ్యక్తులు దాడి చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కార్యకర్త జాఫర్ ఖాదర్‌పల్లిలో టీ తాగుతూ ఉండగా టిడిపి కార్యకర్తలు ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళతావా అంటూ అతనిపై డాడీ చేశారని తెలిపారు. జాఫర్‌ను పరామర్శించేందుకు అదే గ్రామానికి చెందిన మహబూబ్ బాషా (బొలెరో బాషా) ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లగా.. అక్కడ టిడిపి నేతలు మహబూబ్ బాషాను కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. టిడిపి నేతలు అతనిపై భౌతికంగా దాడి చేసి బలవంతంగా గురువారం దువ్వూరు మండలం నారాయణ పల్లిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో కండువా కప్పడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంగా ఎన్నికల జరిగితే వారికి ఓట్లు పడవని తెలిపారు. పుట్టా సుధాకర్ యాదవ్ ఓ అవినీతి చక్రవర్తి అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆరోపించారు. నేర చరిత్ర ఉన్న వారిని టిడిపిలో ప్రోత్సహిస్తున్నారన్నారు.

**దాడి చేసి బలవంతంగా తీసుకువెళ్లారు : మహబూబ్ బాషా**

విలేకరుల సమావేశంలో మహబూబ్ బాషా మాట్లాడుతూ తాను జాఫర్‌ను పరామర్శించేందుకు ప్రొద్దుటూరు ప్రొద్దుటూరు వైద్యశాలకు వెళ్లగా అక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు బెదిరించి బలవంతంగా తీసుకెళ్లి సుధాకర్ యాదవ్ ముందు నిలబెట్టారన్నారు. వాహనంలో భౌతికంగా దాడి చేశారన్నారు. బలవంతంగా టిడిపి కండువా వేసుకోవాలని హెచ్చరించారన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగండ్ల తిరుపాల్‌రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛనుదారులపై కక్ష ఎందుకు?

**ప్రజాశక్తి - చాపాడు**

పెన్షన్ దారులపై సిఎంకు కక్ష ఎందుకు అని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. మైదుకూరులో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం మీద పెన్షన్ విషయమై బురదజల్లే మాటలను చూస్తుంటే ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉందాలేక టిడిపి అధికారంలో ఉందా అని ప్రశ్నించారు. పెన్షన్‌పై మీ ఆరోపణలు చూస్తుంటే మీరు నిజంగానే వృద్ధుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అర్థం అవుతోందన్నారు. ఏప్రిల్ 3, 4 తేదల్లో మాత్రమే రాష్ట్రంలో ఉండే పెన్షన్ దారులకు ఇళ్ల వద్దకే వెళ్లి ప్రభుత్వ ఉద్యోగస్తులు పెన్షన్ ఇచ్చినమాట వాస్తవం కాదా అన్నారు.

**Format C-1**

**(For Candidate to publish in Newspapers, TV)**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr).

| | |
|---|---|
| Name and Address of candidate | : MULE SUDHEER REDDY, D.No. 2-159, Nidijuvvi Village, Yerraguntla Mandal, YSR kadapa District.516309. |
| Name of the Political Party | : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY |
| Name of the Election | : Lagislative Assembly of Andhra Pradesh, General Elections-2024. |
| Name of the Constituency | : 131-JAMMALAMADUGU ASSEMBLY CONSTITUENCY |

I MULE SUDHEER REDDY, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

| S.No. | A Pending Criminal cases | | | |
|---|---|---|---|---|
| | Name of the Court | Case No and Dated | Status of Case(s) | Section (s) of acts concerned and brief description of offence(s) |
| 1 | Junior Civil Judge CUM Judicial Magistrate of First class Court Jammalamadugu | FIR No.131 of 2020. Jammalamadugu Police Station, YSR District, AP | Charge Sheet/ final report not filed against this person | Sec 143,144,147,188, r/w 149 of IPC<br>1. Sec 143 Being a member of unlawfully assembly<br>2. Sec 144: Joining an unlawful assembly armed with a deadly weapon.<br>3. Sec 147:Rioting<br>4. Sec 188: Disobedience to an order lawfully promulgated by a public servant if such disobedience causes obstruction, annoyance or injury to persons lawfully employed. |

B.Details about cases of conviction for criminal offences

| S. No. | Name of Court& date(s) of Order(s) | Description of Offence(s)& Punishment imposed | Meximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Not Appicable | Not Appicable | Not Appicable |

"In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు

## పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలి :సిఐటియు

**ప్రజాశక్తి-సుండుపల్లి**

మండల కేంద్రమైన సుండుపల్లి గ్రామ పంచాయతీలో తీవ్రమైన ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కొబ్బరినూనె, చెప్పులు, టోపీలు, మాస్కులు, గ్లౌజులు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్రమైన మండుటెండలో ప్రజానీకం కొరకు పనిచేస్తున్న కార్మికులకు మజ్జిగతో పాటు మరికొన్ని కనీస సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శి సురేష్‌కి వినతిపత్రం అందించామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలు స్వచ్ఛ భారత్ కార్మికులకు రెండు నెలలు పెండింగ్ జీతం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వడంతో పాటు ఇఎస్ఐ , పిఎఫ్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఎన్.ఓబులేసు. జి.శరమంద బి.కృష్ణయ్య, యం.రాజబాబు, జి.వెంకటయ్య, ఓబుళమ్మ, అనుసూయమ్మ రామసుబ్బమ్మ యల్లమ్మలు పాల్గొన్నారు.

## సృజనాత్మకత సంపూర్ణ వికాసానికి ఆధారం : జెవివి

**ప్రజాశక్తి-రాయచోటి**

సృజనాత్మకత వ్యక్తి సంపూర్ణ వికాసానికి ఆధారమని గోపాల్ రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ 5వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి సంపూర్ణ వికాసానికి సృజనాత్మకత ముఖ్యమని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి సృజనాత్మకతను పిల్లల్లో అలవరుచుకొని విధంగా పాఠ్యాంశాలను రూపొందించాలని అన్నారు. రాయచోటి మండల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం లో ఐదవ రోజు పర్యావరణ అనుకూల వ్యర్థాలతో వివిధ చారిత్రిక కట్టడాల నమూనాలను తాను చేస్తూ పిల్లలకు నేర్పించారు. తరువాత పాల్గొన్న విద్యార్థులు బృందాలుగా చేరి వారికి అనుకూలమైన కట్టడాల నమూనాలను తయారు చేస్తూ ఆనందించారు. తర్వాత రెడ్డన్న చక్కటి చేతిరాత నేర్చుకొనుటకు కొన్ని మెలకువలను నేర్పించారు. ఆంగ్ల అక్షరాలతో పొందుకైన చేతిరాతను నేర్చుకోవడానికి అవసరమైన మెలకువలను ప్రతి విద్యార్థికి నేర్పించారు. కార్యక్రమంలో బయారెడ్డి, రాజశేఖర ,రెడ్డన్న ,ప్రతాప్, రెడ్డిలు పాల్గొన్నారు.

## వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాశక్తి-కలకడ**

మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు యం.వి.కిషోర్‌కుమార్‌రెడ్డి, పి.జవహర్‌బాబు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎండలో ఉండి ఇంటికి వస్తే వెంటనే చేతులు, కాళ్ల కడుక్కో వద్దు. కడగడానికి లేదా స్నానం చేయడానికి ముందు కనీసం అరగంట వేచి ఉండాలని సూచించారు. బాగా అలసి పోయి నట్లయితే, తక్షణమే చాలా చల్లటి నీటిని తాగకూడదని, ఎందుకంటే ఇది సిరలు లేదా రక్త నాళాలు ఇరుకైనదని, గుండె పోటుకు దారి తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఎహెచ్ఇఒ జి.జయరామయ్య, పిహెచ్ఎన్‌కె సుబ్బరత్నమ్మ, హెల్త్ సూపర్వైజర్లు ఎం.వెంకటేశ్వరరావు, బి.రెడ్డమ్మ, సిహెచ్ఒలు గోపికృష్ణ, ఎస్.లావణ్య బి.అశ్విని పాల్గొన్నారు.

**బి.కొత్తకోట:** అధిక ఉష్ణోగ్రతలు,వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు రోజురోజుకు అమాంతం పెరిగిపోతున్నాయని అన్నారు. ఎండల బారి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా శిశువుల్ని కంటికి రెప్పలా కాపాడుకునే తరుణమని, ఎండాకాలం లో తల్లులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉష్ణపోతతో పసికందులు పిల్లలు పడే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తల్లులు జాగ్రత వహించాలని అన్నారు. కాపాడుకునేందుకు ఓరల్ ఫ్లూయిడ్స్ తీసుకోవాలని, మజ్జిగ, కొబ్బరినీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పాపం ప్రభుత్వాలదే

### సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



ప్రచారం చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

**ప్రజాశక్తి-నిమ్మనపల్లె**

ఇండియా వేదిక తరపున సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి శుక్రవారం మండలంలోని రాచవేటివారిపల్లి, మాచిరెడ్డిగారిపల్లి, ఆచార్లపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం సామాన్యుల భూములను రక్షించేదిగా కాకుండా భక్షించేదిగా ఉందన్నారు. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని, ఈ పాపం బిజెపి, వైసిపిలదేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా ఇటువంటి చట్టం తేవాలని ఆదేశించిందని, జగన్ ప్రభుత్వం కేంద్రం ఆదేశాలకు లొంగిపోయి హడావుడిగా ఈ చట్టం తెచ్చి సామాన్యుల హక్కులను హరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భూములపై ప్రభుత్వం పెత్తనం చేసే అవకాశం కల్పిస్తుందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బిజెపి, వైసిపిలు కపట నాటకం ఆడుతున్నాయని ఒకరిపై మరొకరు ఒకరు నెపం నెట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ పాపంలో ఇద్దరికీ బాధ్యత ఉందన్నారు. ల్యాండ్ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పిన్న టిడిపిలో చిత్తశుద్ధి కొరవడిందన్నారు. టిడిపికి చిత్తశుద్ధి ఉంటే మోడీ ద్వారా నీతి ఆయోగ్ ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించాలని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపరచడానికి వైసిపి, బిజెపి-టిడిపి కూటమి ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంపై నిరంతరంగా పోరాడేది కమ్యూనిస్టులు, ఇండియా వేదిక పార్టీలు మాత్రమేనని తెలిపారు. ఈ చట్టాన్ని ఎదుర్కోవాలంటే అసెంబ్లీకి ఇండియా వేదిక సభ్యులను పంపించాలని, కమ్యూనిస్టులను బలపరచాలని కోరారు. గతపది సంవత్సరాలలో వైసిపి, టిడిపి ప్రభుత్వాలు ప్రజలకు నరకం చూపించాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. మదనపల్లె నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి కోసం ప్రజల మనిషిగా ఉన్న మల్లెల పవన్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పి.కృష్ణ మూర్తి, వై.కృష్ణ, విజయ, రాము, మురళి, కళ్యాణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్




సమావేశంలో మాట్లాడుతున్న అభిషిక్త్ కిషోర్

**ప్రజాశక్తి-రాయచోటి**

ఇవిఎంల మొదటి సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా ఇవిఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండ మైజేషన్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ ఓంప్రకాష్ బంకర్, పోలీస్ అబ్జర్వర్ నజీర్‌అహ్మద్‌లతో కలిసి రాండమైజేషన్ ప్రక్రియను చేపట్టిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ఇవిఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేసినట్లు తెలిపారు. జిల్లాలో 15 కంటే ఎక్కువ మంది పార్లమెంటు అభ్యర్థులు బరిలో ఉన్నందున జిల్లాకు అదనంగా వచ్చిన ఇవిఎంలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి సప్లిమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించామని తెలిపారు. కార్య క్రమం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమ క్షంలో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఇవిఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్‌ను చేపట్టామన్నారు. ఇవిఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఇవిఎంల మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, హై ఎక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీస్ బందోబస్తుతో అన్ని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇవిఎం, వివిప్యాట్స్ యంత్రాలను తరలిస్తామని పేర్కొన్నారు. 13న జరిగే పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టడం జరుగుతోందని. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డ్వామా పీడీ మద్దిలేటి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# ఇండియా వేదికతోనే అభివృద్ధి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

**ప్రజాశక్తి-రాజంపేట అర్బన్**

అధికార, ప్రతిపక్ష నాయకులకు ఓట్లు అడిగే అర్హత లేదని, ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. శుక్రవారం రాజంపేట కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఏమాత్రం అభివృద్ధికి నోచుకోకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు తయారైందని అన్నారు. కనీసం ఈ ప్రాంతానికి వైద్య కళాశాల వస్తే ఆ కళాశాలను సైతం ఇక్కడి నాయకులు ఇతర ప్రాంతానికి తరలించారని, గాలేరి-నగరి పూర్తి అయితే రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైతాంగం మూడు పంటలు వేసుకోవడానికి వీలుంటుందని అన్నారు. ఈ రెండు నియోజకవర్గాల ప్రజలకు తాగడానికి, సాగు చేయడానికి అన్ని చెరువులు నింపుకోవడానికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అన్నారు. రాకుండా చేశారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడాలని గతంలో ఆల్విన్ పరిశ్రమ తీసుకొస్తే ఆ పరిశ్రమను సైతం మూసివేసి ప్రత్యామ్నాయ పరిశ్రమ ఏర్పాటు కోసం కనీసం చొరవ చూపలేని నాయకత్వం ఇక్కడ తయారయిందని ఆక్రోశించారు. అధికార, ప్రతిపక్ష నాయకులు దోచు కోవడం, దాచు కోవడం తప్ప నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇండియా వేదిక సభ్యులను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పాటుపడతారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శివరామకృష్ణదేవరా, జ్యోతి చిన్నయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండుగోల మణి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వామపక్ష నాయకులు

## ఇవిఎంలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాశక్తి-రాయచోటి**

పిఒలు, ఎపిఒలు సెక్టోరల్ అధికారులతో పాటు ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల విధులలో ఇవిఎం, వివి పాడ్ ,కంట్రోల్ యూనిట్, పనితీరుపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని రాయచోటి ఎన్నికల రిటర్నింగ్ అధికారి యు. రంగస్వామి పేర్కొన్నారు .శుక్రవారం సాయి ఇంజనీరింగ్ కళాశాలలో రాయచోటి లో ఇవిఎం కమిషన్‌లో సెక్టోరల్ అధికారులకు పూర్తిగా అవగాహన కల్పించి, వారి ద్వారా ఈవీఎంల కమిషన్ చేయించారు. డైట్ కళాశాలలో పిఒలకు, ఎపిఒలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల విధులు పై పలు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బంది అందరూ కూడా అప్రమత్తతతో ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు.

## గండికోట నుంచి మదనపల్లికి తాగునీరు

### -మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**ప్రజాశక్తి-మదనపల్లి**

ముఖ్యమంత్రి పదవినిచ్చిన కాంగ్రెస్‌పార్టీకి, రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కిరణ్‌కుమార్‌రెడ్డి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. శుక్రవారం మదనపల్లి రెడ్డి జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ లో చేరిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చరిత్ర చాలా పెద్దదన్నారు. ఆయనకు రాజకీయ జీవితాన్నిచ్చిన వైఎస్ కుటుంబాన్ని జగన్మోహన్‌రెడ్డి కూడా వెన్నుపోటు పొడిచారని అన్నారు. ముఖ్యమంత్రి కావడానికి అప్పటి కేంద్రమంత్రి జగన్ జైల్లో పెడతానని రాష్ట్రాన్ని విభజిస్తానని రహస్యంగా ఒప్పందం చేసుకొని ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. పార్లమెంట్‌లో రాష్ట్ర విభజన బిల్లు పెట్టినప్పటికీ కిరణ్ కుమార్‌రెడ్డి లాస్ట్‌బాల్ నాదగ్గర ఉందని చెబుతూ ప్రజలకు మోసం చేశారని అన్నారు. హైదరాబాదులో అయ్యప్ప సొసైటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని అన్నారు. అనంతరం విభజన వ్యతిరేకిస్తున్నట్లు నాటకాలు ఆడి జై సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేసి మెడకు చెప్పులు తగిలించుకొని చివరికి తమ్ముని కూడా గెలిపించుకోలేక చతికిలపడ్డారని అన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి మదనపల్లికి తిరుపతి నుంచి మదనపల్లికి నాలుగు లైన్ల రోడ్డు ఏర్పాటు చేయించారని అన్నారు. చరిత్రకెక్కిన బిటి కళాశాలను యూనివర్సిటీ పెంపు చేయడం వైద్య కళాశాల మదనపల్లికి తీసుకురావడం ప్రతి గ్రామానికి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మరోమారు వైసిపిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, మున్సిపల్ చైర్పర్ మనుజరెడ్డి, రెడ్డి జనసంక్షేమ సంఘం సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.